కొట్టుకుపోయిన శివరాంపురం రోడ్డు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో వజ్రపుకొత్తూరు మండలం శివరాంపురం గ్రామానికి వెళ్లడానికి దారి లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి వెళ్లే కంకర రోడ్డు పూర్తిగా తుఫాన్‌కు కొట్టుకుపోవడంతో గ్రామం నుంచి బయటకు వెళ్లడానికి మార్గం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే తమ గ్రామానికి రాకపోకల కోసం రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెద్దతామరాపల్లి - తూముకొండ రహదారికి గండి

- సుమారు 20 గ్రామాలకు రాకపోకలు బంద్

విశాలాంధ్ర-నందిగాం: మండలం పెద్దతామరాపల్లి తూముకొండ బీటీ రహదారి కల్లాడ సమీపంలో ఉన్న కల్లాడ పెద్ద గెడ్డ ఉధృతికి బుధవారం ఉదయం కొట్టుకు పోయింది. దీంతో సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న మండల ప్రత్యేకాధికారి ఐవీ రమణ, ఎంపీడీవో కుమార్ పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

దిమ్మిడిజోల గ్రామ పెద్ద సలాన కృష్ణారావు సౌజన్యంతో 10 ట్రాక్టర్ల కంకర తెప్పించి కొట్టుకుపోయిన రోడ్డును పూడ్చారు. సాయంత్రానికల్లా రహదారి క్లియర్ చేయడంతో రాకపోకలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగలేదు. గురువారం బీటీ వేస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలియజేశారు.

వరహాల గెడ్డలో యువకుడు గల్లంతు

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం దానగోర గ్రామానికి చెందిన సవర లావణ్య (లెబున్) (35) కంబిరిగాం జంక్షన్ వరహాల గెడ్డలో బుధవారం గల్లంతు అయ్యాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరహాల గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో విపరీతమైన చేపలు దొరుకుతాయని భావించి దానగోర గ్రామం నుంచి సుమారు పది మంది యువకులు కంబిరిగాం వరహాల గెడ్డ వద్దకు వచ్చి చేపలు పట్టారు. అందులో భాగంగా సవర లావణ్య పెద్ద చేప పట్టుకొనే క్రమంలో జారి పడి గెడ్డలో కొట్టుకుపోయాడు. ఆ సమయంలో ఉన్న తోటి స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నం చేశారు. గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో గల్లంతు అయ్యాడు. విషయం తెలుసుకున్న పలాస తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, డిప్యూటీ తహశీల్దార్ వాయిలపల్లి గిరి, ఆర్ఐ ప్రసాదరావు, కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారు. ఇదిలా ఉండగా అగ్ని మాపక సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్, డ్రోన్ బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ, పోలీస్ అధికారులు ఘటనా స్థలం వద్ద ఉండి పర్యవేక్షిస్తున్నారు.

అన్నదాతలపై 'మొంథా' పంజా

ముంపునకు గురైన వేలాది ఎకరాల 'వరి' పంట

విశాలాంధ్ర - నరసన్నపేట: నియోజకవర్గంలోని అన్నదాతల ఆశలపై మొంథా తుఫాన్ పంజా విసిరింది. ఆరుగాలం చెమటోడ్చి పండించే వరి పంటలను ముంపునకు గురి చేసింది. వారం రోజుల్లో చేతికి అందాల్సిన వరి పంటను నేలపాలు చేసి, రైతన్నకు తీవ్రమైన శోకాన్ని మిగిల్చింది. గత 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వ హయాంలో రైతన్నలకు హుదూద్ తుఫాన్ వెన్నుపోటు పొడిస్తే, నేడు కూటమి ప్రభుత్వ హయాంలో అన్నదాతలకు మొంథా తుఫాన్ ఆర్థికంగా రోడ్డున పడేసింది. అయితే వాతావరణ శాస్త్రవేత్తల ముందు చూపుతో సముద్ర తీర ప్రాంత ప్రజానీకాన్ని అప్రమత్తం చేసి, ఆర్థికంగా నష్టాన్ని నివారించిన కూటమి ప్రభుత్వం, రైతాంగం పండించే పంటలకు మొంథా తుఫాన్ నుండి భరోసా ఇవ్వలేకపోయింది. నియోజకవర్గం విషయానికొస్తే వందలాది ఎకరాల వరి పంట మొంథా వరద ముంపుకు గురై, ఇటు వ్యవసాయదారులకు, అటు మండలాధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ఏ.డి, ఎల్.వి.మధు బుధవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ నియోజక వర్గంలోని నేలపై పడిపోయిన, వరద ముంపునకు గురైన వరి పంటకు సంబంధించి ప్రాథమిక వివరాలు ప్రకారం నరసన్నపేట మండలంలో-555 ఎకరాలు, పోలాకి మండలంలో-160ఎకరాలు, జలుమూరు మండలంలో-280 ఎకరాలు, సారవకోట మండలంలో-180 ఎకరాలు వరి పంట ముంపుకు గురైనాయని, ఇంకా పూర్తిస్థాయిలో వివరాలు రావాల్సివుందని తెలిపారు.

అంపలాం, గోపాలపెంట గ్రామాల్లో కూలిన గోడలు

మొంథా తుఫాన్ ధాటికి మండలంలోని అంపలాం, గోపాలపెంట గ్రామాల్లో గోడలు కూలిపోయాయి. కరగాం పంచాయితీ అంపలాం గ్రామంలో లొట్టి అప్పలనరసమ్మకు చెందిన ఇంటి గోడ పడిపోగా, గోపాలపెంట గ్రామంలో పెనుగుదురు నారాయణరావుకు చెందిన పశువుల శాల గోడ కూలిపోయిందని తహశీల్దార్,టి.సత్యన్నారాయణ తెలిపారు. అంతేకాక మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో వున్న 80కుటుంబాలకు తుఫాన్ బారి నుండి షెల్టర్ ఏర్పాటు చేసి, ఆహారం అందించామన్నారు.

అర్ధరాత్రి కూలిన ఇల్లు: తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - సోంపేట: కంచిలి మండలం సాలిన పుట్టుగ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి సాలిన డిల్లీరావు కుటుంబం నిద్రిస్తున్న సమయంలో ఒక్క సారిగా ఇల్లు గోడ కూలిపొవడంతో ఆ ఇంట్లో సాలిన డిల్లీరావు, భార్య శేషమ్మ కుమారుడు సాగర్ తన కుమార్తె కాంచన, 8 నెలలు గర్భిణీ కుడా వుంది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో వారెవరికి ఎటువంటి ప్రాణహాని జరగక పోవడంతో ఊపిరి పీల్చు కున్నారు. మొంథా తుపాన్‌కి గోడ కూలిపోవడం అర్ధరాత్రి వారంతా పక్కింట్లో తల దాచుకున్నారు. బుధవారం ఉదయం ఈ విషయం తెలుసుకొని మఖరాపురం సచివాలయం విఆర్‌వో హార్ష, సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంటు వారింటికి వెళ్లి వారితో మాట్లాడి ప్రభుత్వ పరంగా రిపోర్ట్ పంపిస్తామని తెలియజేసారు. మఖరాంపురం సచివాలయ పరిధిలో సిబ్బంది ముందుగానే మట్టిగోడలు, పోయిన ఇంట్లో వున్న వారికి సురక్షిత ప్రాంతం కలిగిన ఇంట్లో వుండాలని తెలియపర్చారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి: పోలాకి మండలంలో గత నాలుగు రోజులుగా మొంథా తుఫాన్ తీర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వ్యవసాయాన్ని నమ్ముకొని ఉన్న రైతులు పొలాలపై లోతట్టు ప్రాంతం రైతులకు నష్టం వాటిల్లింది. నీటి మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం ప్రియాగ్రహారం లోతట్టు గ్రామ రైతులు పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం చెల్లించే పరిహారం పంట నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ సర్పంచ్ లావేటి కృష్ణ, మండల వ్యవసాయ అధికారి చిరంజీవి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో పనుల ప్రతిపాదన

విశాలాంధ్ర-ఆమదాలవలస: రైతులకు అవసరమైన ప్రాధాన్యతాపరమైన పనులను ఉపాధి హామీ పథకంలో పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు చేశారు. బుధవారం వెదుళ్ళ వలస గ్రామంలో సర్పంచ్ చిలకలపల్లి సురేష్ అధ్యక్షతన ఉపాధి హామీ అధికారులు నిర్వహించారు. గ్రామస్తులు స్థానిక నాయకులు ఆధ్వర్యంలో ఊర చెరువు నుంచి గ్రామీణ ప్రాంతం వరకు రహదారి నిర్మాణానికి అలాగే కాలవ నిర్మాణానికి ప్రతిపాదన చేశారు. బొబ్బిలి పేట రోడ్డు నుంచి దండెంవలస వెళ్లే గోర్జి మార్గాన్ని నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదించారు. అలాగే ఎస్సీ కాలనీలో రహదారి నిర్మాణానికి గ్రామస్తుల సమ్మతితో ప్రతిపాదనలు చేసినట్లు ఉపాధి హామీ అధికారులు గట్టి రాము, ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

వర్షాలకు నేలకొరిగిన వరి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: మొంథా తుఫాను కారణంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరిపంటకు నష్టం వాటిల్లింది. భగీరథపురం, ముద్దాడ, ధర్మవరం, రామజోగిపేట, పొన్నాడ, కొత్తపేట తదితర గ్రామాల్లోని వందల ఎకరాల్లో వరి నేలకు ఒరిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తీవ్రంగా నష్టం వాటిల్లిడంతో రైతులు దిగులు చెందుతన్నారు.

శ్రీశయన సంఘ సభ్యులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం పొందూరు పుట్టుగ గ్రామంలో తండ్రి కొడుకులు దూగాన రామ్మూర్తి, ప్రణయ్‌లు ఈనెల 16న రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలయ్యారు. ప్రణయ్ ఇప్పటికే ఇంటికి చేరుకోగా తండ్రి రామ్మూర్తి ఆరోగ్య పరిస్థితి ఇంకను విషమంగానే ఉందని తెలుసుకున్న శ్రీశయన సంఘం సభ్యులు బుధవారం రూ.15, 700లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారికి గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దీనబంధు, సలహాదారులు తాతయ్య, ఇంద్రరావు, రుద్రయ్య, ఢిల్లేశ్వర్రావు, తులసీరావ్, లోకనాథం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కార్యాలయంలో పెచ్చులూడిన స్లాబ్

- బకెట్లతో దర్శనం ఇస్తున్న సహాయక ఇంజనీర్ కార్యాలయం
- ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక భయం... భయం...
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



విశాలాంధ్ర-టెక్కలి: మొంథా తుఫాను ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని స్థానిక పాత మండల కార్యాలయం వెనుక ఉన్న గృహ నిర్మాణ శాఖ కార్యాలయం పైకప్పు స్లాబ్ పెచ్చులు ఊడుతూ కింద పడుతున్నాయి. స్లాబ్ నుండి నీరు కారుతూ కార్యాలయం మొత్తం జలమయం అవుతుంది. దీంతో కార్యాలయం మొత్తం ఒక్కసారిగా బకెట్లతో దర్శనమిస్తుంది. కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియక భయం భయంతో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. గృహ నిర్మాణ శాఖ కార్యాలయమే ఇలా ఉంటే మరి పేద ప్రజలకు గృహ నిర్మాణాలు ఎలా జరుగుతాయో ఒక్కసారి ఊహించుకోవాలని స్థానిక ప్రజలు అంటున్నారు. గృహ నిర్మాణ కార్యాలయంలో పేద ప్రజలు నిర్మాణం కోసం ఎన్నో దరఖాస్తులు,అప్లికేషన్లు, రికార్డు అందులో ఉన్నాయని చినుకు పడితే మొత్తం నిండిపోతున్న కార్యాలయంలో వాటికి రక్షణ ఎలా అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ఉన్నత అధికారులు పెచ్చులూడుతున్న కార్యాలయానికి మరమ్మ త్తులు చేయించాలని, కొత్త భవనాన్ని నిర్మించాలని కార్యాలయానికి వచ్చిన ప్రజలు కోరుతున్నారు.

పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు: మండలం మదనపురం తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున పరిహారాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి మూడు వేలు రూపాయలు నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండలం రామకృష్ణాపురం గ్రామంలో మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని టెక్కలి ఆర్డీఓతో కలిసి పరిశీలించిన ఆయన ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు 3000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను పంపిణీ చేసారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అన్నదొర, తహసీల్దార్ బాలకృష్ణ, ఎంపీడీఓ బి.వి.ఆర్.ప్రసాద్‌రావు, కూటమి నాయకులు ఆగతముడి మాధవరావు, ఆగత్‌ముడి అరుణ్ కుమార్, కుంచదా వెంకట రమణ పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ సీతానగరం తుఫాను పునరావాస కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు, బుధవారం నౌపడ పంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు సుగ్గు శాంతి స్వరూపరెడ్డి, సీనియర్ నాయకులు వాడరేవు కృష్ణారావు ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను వలన నష్టపోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళింగపట్నం పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో తనిఖీ

విశాలాంధ్ర - గార: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత బుధవారం కళింగపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె బడివానిపేట, డి. మత్స్యలేశం గ్రామాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను స్వయంగా పరిశీలించారు. శిబిరాల నిర్వహణ తీరును పరిశీలించిన డీఎంహెచ్‌వో, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి, వైద్య సేవలు అందుబాటులో ఉన్న తీరు, ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు.

మొంథా తుపానుతో 2025 హెక్టార్లలో పంటకు నష్టం

- జిల్లాలో 4801 మంది రైతులు ప్రభావితం
- వ్యవసాయ అధికారుల ప్రాథమిక అంచనా

విశాలాంధ్ర - శ్రీకాకుళం: 'మొంథా తుపాను' కారణంగా జిల్లావ్యాప్తంగా వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. తుపాను వల్ల పొలాల్లో నీరు నిలవడం, ఈదురు గాలుల కారణంగా మొత్తం 2,025 హెక్టార్లలోని పంట దెబ్బతింది. ఈ విపత్తు కారణంగా సుమారు 4,801 మంది రైతులు ప్రభావితమైనట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, జిల్లాలోని 13 మండలాల్లోని 120 గ్రామాల్లో పంట నష్టం సంభవించింది. నీట మునిగిన/దెబ్బతిన్న పంటల్లో ప్రధానంగా వరి పంటకే అధిక నష్టం జరిగింది. మొత్తం దెబ్బతిన్న 2,025 హెక్టార్లలో 2,021 హెక్టార్లు వరి పంట కాగా, కేవలం 5 హెక్టార్లు మాత్రమే ఇతర పంటలు ఉన్నాయ. ఇచ్ఛాపురం మండలంలో అత్యధికంగా 1,118 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, ఇక్కడ 2,963 మంది రైతులు ప్రభావితమయ్యారని, ఈ పంట ప్రస్తుతం గింజ పడుతున్న దశలో ఉందనీ తెలిపారు. పాతపట్నం లు 168 హెక్టార్లలో పంట నష్టం జరిగి, 320 మంది రైతులు ప్రభావితమయ్యారన్నారు. నందిగాం లో 150 హెక్టార్లలో పంట నష్టం జరిగి, 302 మంది రైతులు, వజ్రపుకొత్తూరు లొ 213 హెక్టార్లలో పంట దెబ్బతిని, 372 మంది రైతులు నష్టపోయారన్నారు. ఎచ్చెర్ల లో 6 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఈ పంట 'కర్ర దశ' నుండి 'కంకి వెలువడే' దశలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దెబ్బతిన్న పంటల్లో అధిక శాతం 'గింజ పడుతున్న దశ'లో ఉండడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు, తుది నష్ట అంచనా తర్వాత రైతులను ఆదుకునేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపడతామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

ముంపు పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మండలంలో బుధవారం తుఫాను ప్రభావిత ప్రాంతాల పర్యటనలో చిగురు వలస పంచాయతీ శ్రీరామ్ వలస గ్రామంలో పురిపాకలలో నివసిస్తున్న కుటుంబాలను మంగళవారం పునరావాస కేంద్రానికి తరలించడం జరిగింది. వారికి నియోజకవర్గ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పరామర్శించి బాధిత కుటుంబాలకు నగదు, బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వారికి పక్కా ఇల్లు లేని కుటుంబాలకు పక్కా ఇల్లు గుర్చి చిగురు వలస సచివాలయం సిబ్బందికి తెలియపరచి నమోదు చేసుకోమన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో నీట మునిగిన ముంపు పొలాలను పరిశీలించి రైతులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూర్పు కాపు సాధికారిక సమితి అధ్యక్షులు పల్లి సురేష్, సరుబుజ్జిలి మండల తాసిల్దార్ మధుసూదనరావు, ఎమ్.పి.డి.ఓ పావని, సచివాలయ కార్యదర్శిలు, వీఆర్వో జీ.విశ్వనాథం, ఆముదాలవలస ఏ.ఎమ్.సి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు దవల సింహాచలం, మండల ప్రజా పరిషత్ పాఠశాల చైర్మన్ ఇల్లాకుల ప్రభాకర్ రావు, కొమనాపల్లి రవికుమార్, కూటికప్పల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

శిథిలావస్థలో అంగీన్వాడీ కేంద్రం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని బుడ్డివలస గ్రామంలో అంగన్వాడీ పెచ్చులు ఉడటంతో స్థానికులు అంగన్వాడీ సూపెర్వైజర్‌కి



ఫిర్యాదు చేశారు. సరుబుజ్జిలి మండలంలో చాలా వరకు అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాలు లేక చాలీ చాలని వసతులతో అద్దె భవనంలో కొనసాగు తున్నారు. ఈ విషయమై అంగన్వాడీ సూపెర్వైసర్ అమ్మన్నమ్మను వివరణ కోరగా బుడ్డివలస అంగన్వాడీ కేంద్రాన్ని పి.ఓ. గీత పరిశీలించారాని, త్వరలోని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారని అన్నారు.



సుమారు 400 ఎకరాల్లో పంట నష్టం

విశాలాంధ్ర - మెళియాపుట్టి: మొంథా తుఫాను ప్రభావం కారణంగా పంట నీట మునిగి ప్రాథమిక అంచనా నివేదికలను బట్టి సుమారు 400 ఎకరాల వరకు పంటకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది. మొంథా తుఫాను కారణంగా లాడ్జింగ్, ముంపు అయిన వరి పంట పొలాలను మండల వ్యవసాయధికారి దానకర్ణుడు, సిబ్బందితో కలిసి బుధవారం బందపల్లి, నీలాపురం, జోడూరు, మారేడుకోట కరజాడ, చంపాపురం తదితర గ్రామాలను సందర్శించి పరిశీలించారు. మండలంలో సుమారుగా 400 ఎకరాల వరకు వరి పంట నష్టం ఉన్నట్లు ప్రాథమిక అంచనా నివేదికలను పై అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తూనే, తుఫానుతో ప్రభావిత పంట నీట మునిగి నష్టపోయిన రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. పడిపోయిన వరిచేలను నిలబెట్టి కట్టలు కట్టలుగా కట్టాలని, తదుపరి ఎకరాకి ఒక కేజీ గడ్డ ఉప్పును వరి చేను పైన పిచికారి చేసినట్లయితే గింజ మొలకేత్తకుండా మరియు రంగు మారకుండా ఉంటుందని తెలిపారు. ఈ సందర్శనలో ఆయనతోపాటు విఏఏ వాసవి, కూటమి నాయకులు, రైతులున్నారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర-కవిటి: మొంథా తుఫాను కారణంగా కవిటి మండలంలో పాత కొజ్జిరియా గ్రామంలో పంటపొలాలు నీట మునిగాయి. అలాగే కపాసుకుద్ది, కుసుంపురం, బల్లిపుట్టుగ, మాణిక్యపురం తదితర గ్రామాల్లో పలు చోట్ల పంట నేలకొరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

ఏఎంసీ శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు: ఎమ్మెల్యే ఎంజీఆర్

- 46 ఏళ్లుగా అద్దె భవనంలో నిర్వహించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర - హిరమండలం: ఏఎంసీ శాశ్వత భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం హిరమండలం ఏఎంసీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతోనే ఏఎంసీకి శాశ్వత భవనం లేకుండా పోయిందని అన్నారు. హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాల యంకి శాశ్వత భవనం నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. 46 సంవత్సరాలుగా ఏఎంసీకి సొంత భవనం లేకుండా అద్దె భవనంలో ఏఎంసీ నిర్వహిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన ప్రతిపాదనలు పంపితే అనువైన స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ మామిడి రామకృష్ణ, వైస్ చైర్మన్ కే.కృష్ణమాచార్యులు, మండల టీడీపీ అధ్యక్షులు దారపు ఢిల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్.గోవిందరావు, హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా. పోతురాజు శ్రీధర్, లాడే శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు గోళ్ళ సింహచలం, డిప్యూటీ ఎంపీడీఓ డి.గోవిందరావు, తహశీల్దార్ ఎన్ని గోవింద రావు, ఎస్సై కే.వెంకటేష్, ఏఎంసీ సెక్రటరీ యాసిన్, డైరెక్టర్‌లు పిన్నింటి అప్పలరెడ్డి, లింగిబేరి సిమ్ములు, చీపురు ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజి 2 శ్రీకాకుళం
గురువారం 30 , అక్టోబర్ 2025

నీటమునిగిన పొలాల పరిశీలన

విశాలాంధ్ర - కొత్తూరు: నీటమునిగిన పంట పొలాలను అధికారులు పరిశీలించారు. మొంథా తుఫాన్‌తో వి.యస్.పురం, మదనాపురం తదితర గ్రామాలలో వరి పంట నీటి ముంపునకు గురైంది. గింజ కట్టే దశ నుండి గట్టిపడిన దశలో ఉంటే చేను బలహీన పడి పొట్టకుల్లు తెగులు ఆశించే పరిస్థితులు ఉన్నాయి కనుక నీరు పోయిన తరువాత ఎకరానికి 2 కేజీల పొటాసియం నైట్రెట్ (మల్టీ కే), 200 మి.లీ ప్రోపికొనజోల్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేస్తే నష్ట శాతాన్ని తగ్గించుకోవచ్చని వ్యవసాయ పరిశోధనా స్థానం సీతంపేట సీనియర్ విస్తరణ శాస్త్రవేత్త డా.పి. వెంకటరావు తెలిపారు.

కార్యక్రమంలో మృత్తిక శాస్త్రవేత్త వి.సౌజన్య, వ్యవసాయ సహాయ అధికారి ప్రసన్న లక్ష్మీ, అభ్యుదయ రైతు అంపిలి బుచ్చిబాబు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలు...

విశాలాంధ్ర-ఆమదాలవలస: తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు వరివంట నేల కొరిగింది. దీంతో రైతులు ఈసురో మంటున్నారు. చేతి కి అందు తుందన్న పంట నేల కొరకడంతో దెబ్బతిం టుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండ లంలో దాదాపుగా 5 వేల హెక్టర్ ల్లో వరి సాగు చేస్తు న్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు అనుకూలించడం తో రైతులు ముందుగానే వరి సాగుకు సిద్ధమయ్యారు. మునుపె న్నడూ లేని విధంగా ఈ ఏడాది జూన్ రెండో వారం నుండే రైతులు వరి విత్తనాలు జల్లే పనిలో పడ్డారు.

మండలంలో 30 పంచాయితీల్లో అన్ని గ్రామాల్లో వరిచేలు నేలకు ఒరిగినప్పటికీ 17 గ్రామాల్లో ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు అధికారులు లెక్కల కడుతున్నా రు. తుఫాన్ ప్రభావంతో గాలులతో వీచిన వర్షపు జల్లులకు పంటలు నేలకొరిగాయి. ఈ ఏడాది కొత్త వలస, చీమలవలస, తురక పేట కటియాచార్యులు పేట, వెదుళ్ళ వలస, కొర్లకోట, రామచంద్రాపురం శ్రీనివాసచార్యులుపేట, అక్కుల పేట, మందాడి, ఈస ర్లపేట, జీకే వలస, నిమ్మతొర్లాడ, గ్రామాల్లో ముందస్తు గానే వరి నాట్లు వేయడంతో ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. మరికొన్ని గ్రామాల్లో వెన్ను బయటకు వచ్చి గింజ కట్టె దశలో ఉంది. ఈ సమయంలో వరి చేను నేలకు వరగడంతో పంట దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట ముదిరిన తర్వాత నేలకొరిగినా అంత ప్రభావం ఉండదని ఈ దశలో నేలకు ఒరిగితే గింజలు వచ్చే అవకాశం ఉంద ని ఆందోళన చెందుతున్నారు. వంశధార నాగావళి నదులు కు వరద ముప్పు తప్పింది.

నదుల్లో నీరు తక్కువగా ఉండటంతో పంట కాలువల్లో నీరు కిందకు తొందరగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. మండలం లో దాదాపుగా 15 వందల ఎకరాలు నేలకు ఒరిగి పోగా, దాదాపుగా 500 వందల ఎకరాలు పంట నీట మునిగినట్టు ప్రాథమిక అంచనాగా తెలుస్తుంది. స్థానిక వ్యవసాయ అధికారులు మాత్రం తక్కువ పంట నీట మునిగి దెబ్బతిన్నట్టు జిల్లా అధికారులకు నివేదించి నట్టు తెలుస్తుంది. అధికారులు పూర్తిస్థాయిలో పరిశీ లన చేస్తే తప్ప పంటలు ఏ మేర నీట మునిగాయన్నది తెలిసే పరిస్థితి కానరాదు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు వద్ద ప్రస్తా వించగా మండలంలో కొత్తవలస గ్రామంలో ముంద స్తుగా విత్తనాలు చల్లడం మూలాన ఎక్కువ శాతం పంటలు నేలకొరిగాయని చెప్పారు. 17 గ్రామాల్లో తుఫాను ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. 220 ఎకరాలు పంటలు నీటి మునిగినట్టు ప్రాథమి కంగా గుర్తించి అధికారులకు నివేదించామని తెలి పారు.

గ్రూప్-డి పరీక్షకు నవంబర్ 2 మాక్ టెస్ట్

- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఎర్రన్న విద్యా సంకల్పం" లో భాగంగా ఉద్యోగార్థులకు ఉపయోగపడేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారు. పోటీ పరీక్షలకు నిరుద్యోగులు సన్నద్ధం అయ్యే దిశగా ఇవి ఉపయోగపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్.ఆర్.బి, గ్రూప్ – డి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్థులకు వీలుగా రెండు మాక్ టెస్టులు, శిక్షణా తరగతులు ఇలా ఇప్పటికే అనేక కార్యకమాలు చేపట్టారు. తొలుత శ్రీకాకుళం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు భావించినప్పటికీ.. మిగిలిన ప్రాంతాల నుండి ఉద్యోగార్థులు కోరిక మేరకు పరీక్ష పరిధిని విస్తరించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శ్రీకాకుళం తో పాటుగా విజయనగరం, విశాఖపట్నం, మన్యం జిల్లాల నుండి పాల్గొన్న విద్యార్థులు పరీక్షను రాసి.. సంతృప్తిని, భవిష్యత్ పరీక్షలకు సన్నద్ధతను వ్యక్తం చేశారు. అయితే గ్రూప్-డి ప్రధాన పరీక్షకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఆఖరి మాక్ టెస్ట్ కు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదివరకే రెండు మాక్ టెస్టులను నిర్వహించగా విశేషంగా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ జరుగుతూ ఉండటం, ప్రశ్నాపత్రం కూడా నిపుణులతో రూపొందించి మంచి మార్కుల సాధనకు ఉపయోగపడుతూ ఉండటంతో ఎర్రన్న విద్యా సంకల్పం మాక్ టెస్ట్ లకు విశేష స్పందన లభిస్తోంది. కాగా ఇదే పరీక్షకు కొనసాగింపుగా నవంబర్ రెండవ తేదీన మరో మాక్ టెస్ట్ ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ లు బుధవారం నిర్వాహకులు విడుదల చేశారు. నవంబర్ 2వ తేదీ ఆదివారం ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం శ్రీకాకుళం నగరంలోని ఉమెన్స్ కళాశాల రోడ్ దరిలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మాక్ టెస్ట్ రిజిస్ట్రేషన్ లింక్ (హెచ్‌టీటీపీఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్ వైవీఎస్ శ్రీకాకుళం డాట్ లైవ్/రిజిస్టర్) ద్వారా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు పరీక్ష రోజు ఉదయం పది గంటలకు హాజరు కావాలని కోరారు. గతంలో రిజిస్టర్ చేసుకున్నా సరే.. మరోసారి రిజిస్టర్ అయి హాల్ టికెట్ ను పొందాలని కోరారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, మన్యం జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి ఈ మాక్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర వాసులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

మునిగిన పంటలను కాపాడుకోవాలి

విశాలాంధ్ర -సోంపేట : తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వివిధ ప్రాంతాల్లో మునిగిన పంట పొలాలను రైతులు సకాలంలో కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు కోరారు. సోంపేట మండలంలో బుధవారం రాగోలు వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఉదయ్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి భాగ్యలక్ష్మి, స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు టి భవాని శంకర్రావు, వ్యవసాయ అధికారి బి నరసింహమూర్తి కలిసి వివిధ గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. పొలాల నుంచి బయటకు త్వరగా నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరారు. ముంపు తగ్గిన వెంటనే బూస్టర్ డోస్ గా యూరియా పటాస్ కలిపి చల్లాలని సూచించారు. కీటక నాసిని సిలింద్రనాసిని మందులు కలిపి పిచికారి చేయాలని సూచించారు.

వరి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మండలంలో వరి రైతులు ముంథా తుఫాన్ వలన వరద తాకిడికి పూర్తిగా వరినారు నీట ముగిపోవడంతో మండలంలో వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. తాము పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ముంథా తుపాన్ రావడంతో పూర్తిగా వరినారు మునిగిపోయిందన్నారు. అలాగే ఉద్దానంలె జీడి, మామిడి, మునగ చెట్టులు విరిగిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

యం.అవలంగి, కల్లట లో పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర -హిరమండలం: మండలంలోని యం. అవలంగి, కల్లట గ్రామంలో మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని టెక్కలి ఆర్డిఓ తో కలిసి పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం పరిశీలన చేసి ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు 3000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. అలాగే పరిస్థితులు చక్కబడే వరకు పునరావాస కేంద్రాలలో ఉండేవారికి సకాలంలో భోజనం, మందులు, నిత్యవసర వస్తువులు, అందించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలోతహసీల్దార్ ఎన్ని జోగారావు మండల టీడీపీ అధ్యక్షులు దారపు ఢిల్లేస్వర రావు, డిప్యూటీ ఎంపీడీఓ డి గోవిందరావు, మండలప్రత్యేక ఆహ్వానితులు టి తిరుపతి రావు, మాస్టర్ హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా. పోతు రాజు శ్రీధర్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో దొంగల హల్ చల్

రూ.4.20 లక్షల రూపాయలు చోరీ

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో దొంగలు హల్ చల్ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం కురిసిన వర్షాలకు కాశీబుగ్గ కేటి రోడ్డు జలమయమై పోవడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి.అర్ధరాత్రి రాత్రి నిర్మానుష్యంగా కేటి రోడ్డు తయారవడంతో దొంగలకు చోరీ చేయడానికి సులభతరమైంది. ఇదే అదునుగా భావించి దొంగల బృందం మూడు మెడికల్ షాపులతో పాటు ఒక ఇంటర్నెట్ షాపును లూటీ చేసి షాపులలో గల రూ.4. 20 లక్షల నగదు అపహరించారు. కాశీబుగ్గ లో గత అర్ధరాత్రి దాటిన తరువాత కేటీ రోడ్డు లోని తంగుడు సాంబమూర్తి, రామకృష్ణ, శ్రీలక్ష్మి మెడికల్ స్టోర్ లతో పాటు ఓ ఇంటర్నెట్ సెంటర్ షాప్ ల షట్టర్ తాళాలు పగులగొట్టిన దుండగులు క్యాష్ కౌంటర్లలోని ఉన్న సొత్తును దొంగిలించారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు చోరీలు జరిగిన షాపుల దగ్గరకు చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. శ్రీకాకుళం నుంచి క్లూస్ బృందంను రప్పించి దొంగతనం జరిగిన వివరాలను సేకరించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

నవంబర్ నెల సామజిక పెన్షన్స్ నిధులు విడుదల

ఎంపీడీఓ బివియస్ ప్రసాద్

విశాలాంధ్ర- కొత్తూరు: వచ్చే నెల నవంబర్ కు సంబందించి సామజిక పెన్షన్స్ నిధులు విడుదల అయినట్లు ఇంచార్జి ఎంపీడీఓ బివియస్ ప్రసాద్ రావు ఒక ప్రకటన లొ తెలిపారు మొత్తం పెన్షన్ లబ్ధిదారులు 10578 మంది విడుదలైన నిధులు రూ 4,70,04500 కోట్ల రూపాయలు అని ఎంపీడీవో తెలిపారు 27సచివాలయాలు కార్యదర్శులుమరియు. స్టాఫ్ ద్వారా నవంబర్ ఒకటవ తేదీ ఉదయం 6 గంటల నుండి లబ్ధిదారుల ఇంటికి వద్దనే పెన్షన్ సొమ్ము ను వారికీ పంపిణి చెయ్యడం జరుగుతుంది అని అన్నారు

పునరావాస కేంద్ర బాధితునికి ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: మెంథా తుఫాను కారణంగా సంతబొమ్మాళి మండలం, మరువాడ పంచాయతీ, డి. మరువాడ గ్రామ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రంలో గత మూడు రోజులుగా నివాసముంటున్న తై. వెంకటేష్ కుటుంబానికి మన కూటమి ప్రభుత్వము తరఫున 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల రెవెన్యూ అధికారి హేమసుందర్, మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, కోటబొమ్మాళి ఏఎంసి డైరెక్టర్ సురాడ ధనరాజు, ఉపతహశీల్దార్ హరిబాబు, గ్రామరెవెన్యూ అధికారి సాయికుమార్, మరువాడ మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట లోకేశ్వరరావు, వంశధార నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ మెరుగు నూకయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రహదారిపై నీరు తొలగింపు

విశాలాంధ్ర-టెక్కలి: మెంథా తుఫాను ప్రభావంతో మండలంలోని స్థానిక తొలిసురిపల్లి నుండి చెట్లతాండ్ర వెళ్లే రహదారి మధ్యలో శ్రీనివాస్ నగర్ ఎన్టీఆర్ నగర్ సమీపంలో రహదారిపై నిల్వ ఉన్న వర్షపు నీరును జెసిబి సహాయంతో అధికారులు తొలగించారు. దీంతో అటువైపుగా వెళ్ళిన ప్రయాణికులకు కాస్త ఉపసనం దొరికిందని స్థానికులు అంటున్నారు. నడవడానికి కూడా వీలు లేక గుంతలలో వర్షపు నీరు నిండిపోతుందని దీనిని కాలువలలోకి వెళ్లడానికి అధికారులు పరిశీలించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోళ్ల లవకుమార్, డిప్యూటీ ఎంపీడీవో సింహాద్రి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ రావు, వీఆర్వో యుగంధర్ మరియు సిబ్బంది స్థానిక ప్రజలు ఉన్నారు.

5నెలల చిన్నారి హార్ట్ సర్జరీ కి రూ.50వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర -టెక్కలి: మండలం లోని బన్నువాడ గ్రామంలో 5 నెలల పొత్తంగి బేక్షిత్ కి ఆరోగ్యం బాగోలేదని హాస్పిటల్ కు తీసుకువెళ్తే అన్ని పరీక్షలు జరిపిన వైద్యులు గుండె లో సమస్య ఉందని ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని తెలియజేశారు. తండ్రి పొత్తంగి ఆనందరావు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గుండె పగిలే విషయం విన్నాక ఏమి చేయాలో తెలియక కొంత మంది దగ్గర అప్పుచేసి సర్జరీ కొరకు హైదరాబాద్ కిమ్స్ లో జాయిన్ చేశారు.. తమ దగ్గర వున్న డబ్బులన్నీ అయిపోవడంతో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడని తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం వారు స్పందించి పలువురి దాతల ద్వారా సేకరించిన రూ.50 వేలు ఆర్థిక సాయం ను బుధవారం భేక్షిత్ తండ్రి ఆనంద్ కు అందించినట్లు అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం చిన్నారుల వైద్యం కొరకు సుమారు 7 లక్షల వరకు ఖర్చు చేశామన్నారు. అభయం సేవా సంఘం పిలుపు మేరకు స్పందించి తోచిన సాయం అందించిన ప్రతిదాతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు,సెక్రటరీ లాడె కామేశ్వర రావు, ట్రెజర్ శ్రీనివాస బెహరా, మరియు సంఘ సభ్యులు వకుళభరణం ఈశ్వరరావు, యన్ సింహాచలం, అద్దాల వీరభద్రచారి, ధర్మవరపు పూర్ణాచారి, మున్నా, జగదీష్ పొరిడ, సాహుకారి రాజేష్, షణ్ముఖ మాస్టర్ పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన తిలక్

- తనష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

- ఎకరాకి 50 వేలు ప్రభుత్వమే చెల్లించాలి..

తిలక్ డిమాండ్

విశాలాంధ్ర -టెక్కలి: మొంథా తుఫాను వల్ల గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగి పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి ఎకరాకి రైతుకు 50 వేల రూపాయలు ప్రభుత్వం నేరుగా చెల్లించాలని వైసిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ డిమాండ్ చేశారు. వర్షం వల్ల నందిగాం మండలం చిన్న తామరపల్లి, కర్లపూడి గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కనీసం రైతులకు ఎరువులు కూడా పంపిణీ చేయకపోవడం వల్ల దళారుల దగ్గర అధిక రేటుకు ఎరువులు కొనుగోలు చేసి పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడం జరిగిందని, అయితే ఈ వర్షాల వల్ల వరి పంట నేలకొరిగి నీట మునిగి పోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. పంట పొలాలు నీట మునిగి రెండు రోజులు గడుస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు గాని రెవెన్యూ అధికారులు కానీ పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడం లేదని మండిపడ్డారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణం ప్రభుత్వ స్పందించి గ్రామాల్లో అధికారుల ద్వారా నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి పంట పోయిన ప్రతి ఎకరానికి రైతులకు నేరుగా 50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, వైఎస్సార్సీపీ నాయకులు చిన్ని జోగారావు యాదవ్, సర్పంచులు పోలాకి మోహనరావు, జద్యాడ జయరాం, తమిరి రాజు, తమిరి దేవేందరరావు, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, సైలాడ లావన్న, టొంప రామారావు, మన్నెల రమణ కర్లపూడి పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల వితరణ

విశాలాంధ్ర-టెక్కలి: మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న 70 మంది కార్మికులకు శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి సందర్భంగా టంకాల నాగరాజు కుటుంబ సభ్యులు సుమారు 40 వేల రూపాయలుతో దుస్తులు మరియు చేతి గ్లౌజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు ఎంతోమంది ప్రాణాలు కోసం చెత్తా చెదారాలను తొలగించి ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికులకు రక్షణ కల్పించుకోవడం మన ధ్యేయమని అన్నారు. వేకువ జాము నుండి పట్నంలో ఉన్న వివిధ ప్రాంతాలు పారిశుద్ధ్యన్ని శుభ్రపరుస్తూ అందరూ ఆరోగ్యాలు కాపాడుతున్నది పారిశుద్ధ్య కార్మికులే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిల్పిఓ అలివేలు మంగమ్మ, ఎంపీడీవో ఎం రేణుక, డిప్యూటీ ఎంపీడీవో కే సింహాద్రి, జిల్లా అధ్యక్షులు సూర్యా రామచంద్రరావు, పప్పల నాగేశ్వరరావు, బోయన నరసింహమూర్తి, చంటి, అన్నపూర్ణ, జగదీశ్వరరావు, వైశ్య సంఘం అధ్యక్షులు లాడే శ్రీనివాసరావు, మామిడి రాము, సర్పంచ్, ఈఓ వెంకట శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, సత్య సాయి బాబా సభ్యులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాన్ని ప్రైవేటీకరణ చేయవద్దు

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలోని వైద్యాన్ని ప్రైవేటీకరణ చేయవద్దని, పేదవారికి ఉచితంగా అందించాల్సిన వైద్యాన్ని అందని ద్రాక్ష చేయవద్దని పోలాకి జెడ్పీటీసి, డా.ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం మండలంలోని మాకివలస, పోతయ్యవలస, కొబగాం గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేశారు. అనంతరం కృష్ణచైతన్య మాట్లాడుతూ లంచానికి తావు లేకుండా నవరత్నాలు పథకాలను అందించే ఘనత మాజీముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యిందని విమర్శించారు. అలాగే పంచాయితీలోని కమిటీ సభ్యుల సలహా మేరకు పంచాయితీ సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థికి అవకాశం కల్పిస్తామని, మీ

రామచంద్రరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర -పోలాకి: మండలంలో గొల్లవానిపేట గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన రామచంద్రరావు కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు సర్పంచ్ అర్జాల విష్ణు మాజీ సర్పంచ్ కొమర సూర్యప్రకాష్ దాసరి తవిటియ్య మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాంపురం రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర -నందిగాం: మండలం గొల్లవూరు, చిన్నారిగోకర్లపల్లి, రాంపురం, బెల్లుకోల, భైరిబొడ్డపాడు, పద్మాపురం,కర్లపూడి,ఎద్దతామరాపల్లి , కోమటూరుగ్రామాలను బుధవారం వ్యవసాయశాస్త్రవేత్తలుమధుకుమార్, స్టాలిన్ ఏడీ జగన్మోహనరావుతో కలిసి బుధవారం పరిశీలించారు. నేలకొరిగిన పంటలను చూసి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పొలాల్లో నీటిని తోడేయాలని ఉప్పు ద్రావణం వెన్నులపై చిలకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో పి. శ్రీకాంత్‌వర్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆవాస్ యోజన పథకం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-టెక్కలి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ పేర్కొన్నారు. స్థలం ఉండి కొన్ని సంవత్సరాలుగా ఇంటి కోసం ఎదురుచూస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం నుండి 1.59 వేల రూపాయలతో ఇంటి నిర్మాణం కొరకు పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం వచ్చేనెల 5వ తేదీతో ముగుస్తున్నదని కనుక అర్హులైన ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగేఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ ఇళ్ల స్థలాలకోసం చూస్తున్నవారు వచ్చేనెల 15వ తేదీ లోపు ఇళ్ల స్థలాలు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పేదలకు ఇల్లు నిర్మించడమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పని చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా రాంజీ కోరుతున్నారు.

ఏపీఈఏపీ సెట్ బైపీసీ స్ట్రీమ్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఏపీ ఈఏపీ సెట్-2025 బైపీసీ స్ట్రీమ్లో రాసిన విద్యార్థులు బీ ఫార్మసీ, ఫార్మా డీ కోర్సుల్లో చేరేందుకు తుది కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం), సహాయ కేంద్రం సమన్వయకర్త కె. నారాయణరావు తెలి పారు. నవంబరు 1 నుంచి 4వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలన్నారు. 3 నుంచి 5వ తేదీ వరకు ఆన్లైన్లో సర్టిఫికేట్ల పరిశీలన, కళాశాల, కోర్సు ఎంపికకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలన్నారు. 6న వెబ్ ఆప్షన్ల నమోదులో మార్పులు చేస సకోవచ్చన్నారు. 7న సీట్ల కేటాయింపు, 8 నుంచి 11వ తేదీలోగా సీటు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేయాలన్నారు.